# 18

# నిత్య బహుమానము మరియు నిత్య శిక్ష

మన మనస్సులు గ్రహించడానికి అతి కష్టంగా ఉండే భావన "నిత్యత్వం" – ఎన్నడూ అంతంలేని ఉనికి. ఈ భౌతిక విశ్వంలో మనం చూడగల తాకగల ప్రతిదానికి ఆరంభం ఉంది, అంతమూ ఉంది; గనుక నిత్యత్వమనే భావన అంతుపట్టనిదై యుండ వచ్చు. నిత్యత్వమనేది మన అనుభవానికి వెలుపల ఉండేదైయుండడంవలన, దాన్ని గ్రహించడం మన మనస్సులకు దాదాపు అసాధ్యమే.

ఈ అల్పకాల జీవితంలో మనం చేయగలిగే దానంతటితో నిత్యత్వమంతా అక్కడ నివసించే హక్కును మనం సంపాదించుకోలేమని ఎరిగియుండియు, దాని వింతలన్నిటితో పాటు దేవుడు తన పరలోకాన్ని మనకు ప్రసాదిస్తాడనే దానితో సంసిద్ధంగా అంగీకరిస్తాం. అదే సమయంలో, ఈ కొద్ది జీవితకాలంలో జరిగించే నరక యాతనలకు తగినంత చెడుగు కాదని – దానికి మనం ఆక్షేపణ తెలుపుతాం. దుర్నీతిపరులమీద దేవుడు తన పగ తీర్చుకొనుటకంటె నీతిమంతులు ఆయన కృపా కనికరములకు ఎక్కువ పాత్రులై యుంటారని మనం తలంచవచ్చు.

దేవుని కనికరము, కృప ప్రేమలతో నిత్య శిక్ష సమన్వయం కానేరదని కొందరు తప్పుగా తలంచవచ్చు. గనుక, ప్రేమపూర్ణుడు, దయామయుడు, అన్నిటిని తాళుకొను దేవుడు అనే తలంపులకు అనుగుణ్యమైనట్టే వారు బైబిలును వ్యాఖ్యానించడానికి చూస్తారు (1 తిమోతి 1:2; 1 యోహాను 4:8). దేవుని మరో స్వభావాన్ని వారు అలక్ష్యం చేశారు: ఆయన ఉగ్రుడును, పగతీర్చుకొను దేవుడునైయున్నాడు.[1] ఆయన దుర్నీతిని ద్వేషిస్తాడు (హెబ్రీ. 1:9), కాఠిన్యం చూపుతాడు (రోమా 11:22), మరియు ఆయన దహించు అగ్నియైయున్నాడు (రోమా 12:29). "కాబట్టి దేవుని అనుగ్రహమును

కాఠిన్యమును అనగా పడిపోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీమీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు" అని మనం చదువుతాం (రోమా 11:22). "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" అని హెబ్రీ. 10:31 అంటుంది.

పేతురుతోను (లూకా 22:31, 32); పౌలుతోను (1 తిమోతి 1:15, 16), మరి యితరులతోను చూపిన దేవుని యొక్క దయ క్రొత్త నిబంధనలో చిత్రింపబడింది. ఆయన ఉగ్రత అననీయ సప్పీరాల మరణమందును (అపో. 5:1–10), హేరోదు మరణమందును (అపో. 12:20–23) కన్పిస్తుంది. తమ తప్పు నడతను బట్టి దేవుడు ఈ ప్రజలను మరణంతో మొత్తాడు.

అవిధేయులైన వారిపట్ల దేవుడు చూపిన వైఖరి, ఆయన తీవ్రంగా శిక్షించగలవాడై నట్టును సూచిస్తుంది. దేవుడు కేవలం ప్రేమామయుడై యున్నట్టు మాత్రమే చూసేవారు, పాపము యెడల ఆయనకున్న భయంకరమైన అయిష్టతను, ఆయన చిత్తానికి లోబడని వారిపట్ల ఆయన శిక్షా విధానాన్ని తేలికగా చూస్తారు.

## శిక్ష యొక్క పూర్వ దృష్టి

ఆనందం యొక్క తమాషాలు జీవితంలో అంతం లేకుండ ఉండాలని మనం కోరుకొంటూ ఉండగా, బాధ వెంటనే అంతరించాలని మనం కోరతాం. ఆనందదాయక మైనది అనుభవింపగలిగేది శిక్ష కాదు. మనకు అంగీకారం కాని వాటిని సహించేలా చేసేది తప్పు చేసిన దానికి శిక్ష విధించుటచేతనే. తాను ఏమి జరిగిస్తానని దేవుడు చెప్పింది బాధకరంగా కన్పించినట్లయితే, అలాటిది ఎదురుచూడవలసిందే. పాప మానవుని దేవుడు మరి యింకేవిధంగా శిక్షింపబోతాడు?

### శిక్ష ఎలాటిదై యుండబోతుంది?

మనం ముందుగానే తీర్మానించినట్టు, కాలాంతమందు దుష్టులయొక్క శిక్ష అంతము లేనిదై యుంటుందని బైబిలు బోధిస్తుంది. "నిత్యశిక్ష" ఎలాటిదై యుండబోతుందో మనం ఊహించలేం (మత్తయి 25:46).

రూపుమాపబడుతుందా? నిరంతరం ఎవరూ శిక్షింపబడరని కొందరు బోధి స్తున్నారు. "నిత్యశిక్ష" అంటే, ఉనికిలో లేకుండ చేయబడడమేనని, గనుక అవిధేయులు సర్వనాశనం చేయబడతారు లేక రూపుమాపబడతారని వారు నమ్ముతారు. ఆత్మ

దేహములు నరకంలో నశింపచేయబడతాయనే తమ విశ్వాసాన్ని మత్తయి 10:28 మీద ఆధారం చేసికొంటారు.

మత్తయి 10:28లో "నశింపచేయబడు" అని తర్జుమా చేయబడ్డ గ్రీకు పదం *apollumi* "నశించిపోవు" అనియు (మత్తయి 8:25), "తప్పిపోవు" అనియు (లూకా 15:4, 6) తర్జుమా చేయబడింది. మత్తయి 9:17 ప్రభువు పోలికగా చూపిన ద్రాక్షారసపు తిత్తులు పాడైపోతాయి గాని, లేకుండా పోవు; మరియు – గొర్రెగాని, నాణెంగాని, తప్పిపోయిన కుమారుడు గాని (*apollumi*) కనుగొనబడ్డాయి (బడ్డాడు) (లూకా 15:6, 9, 24). "నశించినదానిని వెదకి రక్షించుటకు" మనుష్యకుమారుడు ఈ లోకానికి వచ్చాడు (లూకా 19:10). అంతే కాదు, "నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని దక్కించు" కొనునని ప్రభువు వాగ్దానం చేశాడు (మత్తయి 10:39). రూపుమాపబడిందైతే తిరిగి దొరకడమో, రక్షింపబడడమో జరుగదు కదా? ప్రత్యేకింపబడిన ఏ సందర్భంలోనైనా, *apollumi* అనే పదానికి భావం, "నశించిపోవుట, పాడైపోవుట, తప్పిపోవుట, లేక నాశనమగుట"యే గాని, "రూపుమాపబడుట" అని మాత్రం కాదు.

దుష్టులు నిత్యత్వమంతటను శిక్షింపబడుతునే ఉంటారు: "వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు లేచును; ... (వారు) రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు" (ప్రకటన 14:11). ప్రకటన 20:10 అపవాదియు, క్రూర మృగమును, అబద్ధ ప్రవక్తను గూర్చిన, శిక్షయు అలాగుననే వర్ణించబడింది. ప్రకటన 19:20లో క్రూర మృగమును అబద్ధ ప్రవక్తయును గంధకముతో మండు అగ్ని గుండములో పడవేయబడిరి. దానిలోనికి త్రోయబడిన వారిని ఆ అగ్ని గుండం రూపుమాపగలిగి యున్నట్టయితే, ముందుగా అందులోనికి త్రోయబడిన క్రూర మృగమును అబద్ధ ప్రవక్తయు అపవాది త్రోయబడడానికి వెయ్యి సంవత్సరాలు ముందుగానే కాలిపోయి ఉండేవారు (ప్రకటన 20:2, 3). వారింకా అగ్ని గుండంలోనే ఉండి, "యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" (ప్రకటన 20:10).

మోషే ధర్మశాస్త్రాన్ని నిరాకరించిన ఇశ్రాయేలీయులకంటె క్రొత్త నిబంధన క్రింద దేవుని కృపను తిరస్కరించిన వారు ఎక్కువైన దండనకు పాత్రులుగా ఎంచబడతారు (హెబ్రీ. 10:29). మోషే ధర్మశాస్త్రాన్ని నిరాకరించినవారికి యివ్వబడిన కఠిన శిక్ష మరణమైనందున, మరణముకంటెను భయంకరమైన శిక్ష ఉండియుండాలి. ఆ శిక్ష నరక శిక్ష.

వాస్తవమైన శిక్షయా? నరకం (గ్రీకు – గెహెన *gehenna*[2]) అనేది నిజమైన

స్థలం, యాకోబు 3:6 మినహా, అది ప్రత్యేకించి ప్రభువుచే[3] ప్రస్తావించబడింది. మృతులైన వారి నిమిత్తము ఏర్పరచబడిన హెడెస్ అనే దానికిని, దుష్టులను శిక్షించడానికి నియమించబడిన నరకము అనే దానికిని మధ్యగల స్పష్టమైన వ్యత్యాసాన్ని గమనించాలి.

యెరూషలేమునకు దక్షణముగా హిన్నాము కుమారులకు చెందిన పర్వత కనుమకు గెహెన (*gehenna*) అనే పదం తొలిసారిగా వర్తించింది. ఆ చోటు అటు దేవునికిని, నరునికిని ద్వేషం కలిగించేదిగాను, అయిష్టత పుట్టించేదిగాను మారింది. ఎందుకంటే విగ్రహారాధకులైన వారు తమ పిల్లలను ఆ స్థలంలో దహించారు.[4] ప్రభువైన యేసు జీవించిన దినాల్లో యెరూషలేము యొక్క చెత్తాచెదారం పడవేసే స్థలంగా మారిపోయింది. అది కంపుకొట్టేది, పురుగులతో లుకలుకలాడేది, నిరంతరం వేయబడే మంటలచే పొగవస్తూ ఉండేది. దుష్టులు శిక్షింపబడే స్థలానికి గెహెన అనేది తగిన వర్ణనగా ప్రభువుచేత ఉపయోగించబడింది.

గెహెనయొక్క మంటను అగ్ని గుండానికి పోలికగా ప్రభువు ఉపయోగించారు (మత్తయి 13:42, 50). ఆ అగ్ని నిత్యముండేది, అది ఎన్నడూ ఆరిపోదు (మత్తయి 3:12; 18:8; 25:41; మార్కు 9:48)[5] పురుగుచావదు అనికూడ ఆయన అన్నాడు. కళేబరాలను పురుగులు తినివేసి, అగ్ని దహించుతున్నట్టయితే, అగ్ని ఆరిపోతుంది, తినడానికి ఏమీ మిగిలియుండనందున పురుగులు కూడా చస్తాయి. అగ్ని, పురుగులు అనే వాటిని అక్షరార్థంగా ప్రభువు ఉద్దేశించియుండక పోవచ్చు, కాని శిక్ష అంతము లేనిదై యుంటుంది అనే విషయాన్ని సూచించడానికి ఆయన ఆ పదాలను ప్రయోగించారు.

"అగ్ని" అక్షరార్థమయ్యింది కానట్లయితే, ప్రభువు మాటిమాటికి ఆ పదాన్ని ఎందుకు ప్రయోగించారు? మరోవైపు, గ్రహించలేని ఆత్మలకొరకైన శిక్షను భౌతికమైన పదజాలంతో కాకపోతే మనకు అర్థమయ్యేలా ఎలా వర్ణించగలరు? పరలోకపు సౌందర్యాన్ని అదే విధంగా భౌతికమైన పదాలతో వర్ణించియుండవచ్చు. నరకము యొక్క భయంకరత్వము మనకు అర్థమయ్యేలా సహాయపడే భౌతికమైన పదాలను ప్రభువు ఉపయోగించి యుండవచ్చు.

నరకంలో ఏ విధమైన శిక్ష అనుభవించబోతారు? అవిధేయులు ఎదురు చూడవలసింది ఎట్టిదైయుంటుంది?

1. నరకానికి పంపబడేవారు "నన్ను విడిచి… పోవుడి" అని చెప్పబడ్డారు (మత్తయి 7:23; 25:41; లూకా 13:27లను కూడా చూడు). వారు దేవునినుండి వేరుచేయబడినవారై యుంటారు.

2. దేవుని సముఖమునుండి పారద్రోలబడినవారై నరకములో ఉన్నవారు శిక్షింపబడతారు (2 థెస్స. 1:9). దేవుడు వారిని చూడరు, వినరు, లేక వారికి సహాయము చేయరు అనే దాన్ని సూచించవచ్చు.
3. అపవాదియు, వాని దూతలును, లోకమందు నివసించిన దుష్ట జనులందరు నరకమందు శిక్షింపబడతారు (మత్తయి 25:41).
4. నరకమనేది అగ్ని గంధకములతో కూడిన యాతనకరమైన స్థలమైయుంది (ప్రకటన 14:20; 20:10; 21:8లను కూడా చూడు).
5. నరకమందున్న వారు నిత్య నాశనమనే దండన పొందుతారు (2 థెస్స. 1:9).
6. దేవుని నిత్య రాజ్యములో ప్రవేశించడానికి వారు అనుమతింపబడరు (1 కొరింథీ. 6:9; గలతీ. 5:21).
7. వారు దేవుని ఉగ్రతను అనుభవిస్తూ ఉంటారు (మత్తయి 3:7; రోమా 2:5; 5:9; ఎఫెసీ. 5:6; కొలస్సీ. 3:6). ఏమియు కలుపబడకుండ అది పోయబడుతుంది (ప్రకటన 14:10).
8. వారు వెలుపల చీకటిలోనికి త్రోయబడతారు (మత్తయి 8:12; 22:13; 25:30; 2 పేతురు 2:17; యూదా 13లను చూడు).
9. వారు శిక్షా విధి పొందుదురు (మార్కు 16:16; యోహాను 5:29; 2 థెస్స. 2:12; 2 పేతురు 2:3; KJV).
10. వారు క్షయత అనే స్థితిలో ఉంటారు (గలతీ. 6:8).
11. దేవునియొక్క పగ తీర్చుకొనడాన్ని వారు అనుభవిస్తారు (రోమా 12:19). ఈ విధంగా శిక్షింపబడడం వర్ణనాతీతం. వారు దేవుని ఉగ్రతను, రౌద్రాన్ని అనుభవిస్తారు (రోమా 2:9). తీవ్రమైన బాధను వర్ణించే – ఏడ్పును పండ్లు కొరుకుటయు అక్కడ ఉండును అని ప్రభువు తెలియజేశారు (మత్తయి 8:12; 13:42, 50; 22:13; 24:15; 25:30; లూకా 13:28).

నరకాన్ని గూర్చి చెప్పబడినదంతా భీతిని కొల్పేలా చెడ్డదైయుంది; దాన్ని గూర్చి మంచిది ఏది చెప్పబడలేదు. అక్కడికి వెళ్లేవారందరు జీవించిన ప్రతి దుష్టునితోను, అపవాది, వాని దూతలతోను నిరంతరం కలిసి ఉండవలసియుంటారు (మత్తయి 25:41)! వారు దేవునితో గాని, నీతిమంతులతో గాని ఎన్నడు ఉండరు. వారు నిరంతరం చీకటిలో ఉంటారు. వెలుగైయున్న దేవుడు అక్కడ ఉండడు. సూర్యుడు, నక్షత్రరాసులు, నక్షత్రాలు, విశ్వానికి సంబంధించిన ఏ వెలుగును అక్కడ ఉండదు. దేవుడును, ఈ

వెలుగిచ్చేవియు  లేనందున, అక్కడ కేవలం చీకటి మాత్రమే ఉంటుంది.

## నరకానికి ఎవరు వెళ్లతారు?

శిక్షింపబడేవారెవరో మనం తెలుసుకున్నాం. మూర్ఖపు పట్టుదలగలిగి మారుమనస్సు పొందని హృదయాలు, అంటే కాఠిన్యమును మార్పుపొందని హృదయాలుగలవారు, సత్యమునకు లోబడక దుర్నీతియందు అభిలాషగలవారు (రోమా 2:5, 8, 9). దేవుని ఎరుగనివారు ... మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారు (2 థెస్స. 1:8) కూడా యిందులో చేర్చబడ్డారు. పరలోకానికి పోనివారి జాబితాను పౌలు యిచ్చాడు, అంటే వారు నరకానికి వెళ్లతారనేదే భావం (1 కొరింథీ. 6:9; గలతీ. 5:21; ఎఫెసీ. 5:5). వారు జీవించిన జీవితపు విధానాన్నిబట్టి, నరకము వారి నిత్య నివాసంగా ఉండి పోతుంది.

భయాన్ని గూర్చి క్రొత్త నిబంధన మాట్లాడడంలో ఆశ్చర్యం లేదు. పౌలు యిలా అన్నాడు, "కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాము" (2 కొరింథీ. 5:11). అదే పంథాలో పేతురు కూడా పలికాడు, "పక్షపాతము  లేకుండ క్రియలనుబట్టి ప్రతివానిని తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థనచేయుచున్నారు గనుక మీరు పరదేశులై యున్నంతకాలము భయముతో గడుపుడి" (1 పేతురు 1:17). "మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమునుకూడ నరకములో నశింపజేయగల వానికి మిక్కిలి భయపడుడి" అని ప్రభువు తెలియజేశారు (మత్తయి 10:28). పౌలు కూడా యిలా రాశాడు, "కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నాయెదుట ఉన్నప్పుడు మాత్రమే గాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించు కొనుడి" (ఫిలిప్పీ. 2:12).

"పరిపూర్ణ[6] ప్రేమ భయమును వెళ్లగొట్టును" (1 యోహాను 4:18), మరియు పరిపూర్ణమైన ప్రేమ మనలను విధేయులనుగా చేయును (1 యోహాను 14:15, 21; 1 యోహాను 5:3). దేవుని యెడల ప్రేమను, భయమును మనం పెంపొందించుకోవాలి. ఆయనను సేవించునట్లుగా దేవుని పట్ల మన ప్రేమ ఆయన యొద్దకు మనలను ఆకర్షించాలి, గౌరవించి, ఆయన చిత్తాన్ని జరిగించేలా ఆయనయందలి భయము మనలను నడిపించాలి (1 పేతురు 1:17).

మనం నరకానికి వెళ్ల కోరకుండేలా మనలను ఒప్పించడానికి నరకం మీద

చెప్పబడినదంతా సరిపోతుంది. నరకం మన కొరకు రూపొందించబడలేదు; అది అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడింది. లోకంయొక్క చరిత్రయంతటిలో తాను కలిగించిన తొందరయంతటి నిమిత్తము, దేవుడు రూపించగలిగినంత వేడైన నిత్య నరకానికి అపవాది తగినవాడై వుంటాడు. ఏదియెలాగున్నా, మనం యిలా చెప్పినప్పుడు, దేవునికి విధేయులు కాక, అపవాదినను సరించినవారు, వారి పాపము నిమిత్తం తేలికైన గద్దింపుకు మించిన దానికి పాత్రులై యున్నట్టు మనం గ్రహించాలి.

నరకాన్ని తప్పించుకొనడం పరలోకం చేరడమనేది మన అతి ప్రాముఖ్యమైన లేక ప్రధానమైన గురియై యుండాలి. మిక్కిలి మర్యాదగల స్థలం పరలోకం, పరలోకంలో మర్యాదగల స్థలాలున్నట్టయితే, అవి నరకంలోని అతి శ్రేష్ఠమైన స్థలాలకంటే ఎక్కువ కోరదగినవైయుండాలి, యింతకు నరకంలో శ్రేష్ఠమైన స్థలాలున్నట్టయితే. దేవుడు కోరిన రీతిగా జీవించుతూ, పరలోకానికి పోయేలా యితరులు సిద్ధపడేలా వారికి సహాయ పడుతూ, నరకం యొక్క యాతనలను మనం తప్పించుకోవచ్చు.

## పరలోకం యొక్క పూర్వ దృష్టి

ప్రభువైన యేసు చేసిన ఆసక్తికరమైన ఒక వాగ్దానమేమంటే – "పరలోకమందు మీ ఫలము అధికమగును" అనేది (మత్తయి 5:12; లూకా 6:23). క్రైస్తవులమైన మనకు నిరీక్షణ ఉంది (ఎఫెసీ. 4:4). క్రైస్తవులుగా జీవించే జీవితం తగినదిగా చేసే ఒకే ఒక దీవెన పరలోకంలోని జీవితం అత్యధికమైన మహిమకలదై యుంటుంది. పరలోకాన్ని గూర్చి ఏ యితర జనానికి అన్ని పాటలు లేవు సరిగదా. భవిష్యత్ గృహమును గూర్చి అంత తరచుగా మరి ఎవ్వరూ పాడరు. ఇతరులను నిరాశకు, నిస్పృహకు ఈడ్చు కొనిపోయే అనేక కష్టాలు బాధలు మనలను పరలోకాన్ని గూర్చిన నిరీక్షణ ద్వారా ఆనందంగా తీసికొని పోతాయి (1 థెస్స. 4:13).

"గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నా"నని ప్రభువు అన్నారు (యోహాను 10:10) సమృద్ధియైన జీవము సహా సమస్యలు లేనిది కాదు. "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రతుక నుద్దేశించువారందరు హింసపొందుదురు" అని పౌలు అన్నాడు (2 తిమోతి 3:12). "ఈ జీవితకాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైన యెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము" అని చెప్పేలా తానను భవించిన హింసలు పౌలును నడిపించాయి (1 కొరింథీ. 15:19). క్రీస్తుకొరకు తాను

అనుభవించిన బాధలను గూర్చి అతడు యిలా వ్రాశాడు, "మనుష్యరీతిగా, నేను ఎఫెసులో మృగములతో పోరాడినయెడల నాకు లాభమేమి? మృతులు లేపబడని యెడల - రేపు చనిపోదుము గనుక తిందము త్రాగుదము" (1 కొరింథీ. 15:32; యెషయా 22:13).

ఎక్కువగా ఎదురు చూచేందుకు క్రొత్త నిబంధన మనకు అనుమతినిస్తుంది. రక్షింపబడినవారి నిత్యనివాసమనే భావంతో, లేఖనాలయందు పరలోకము తరచుగా ప్రస్తావించబడలేదు లేక వివరంగా వర్ణింపబడలేదు, కాని అనేక పర్యాయాలు పరలోకపు దీవెనలు సూచించబడ్డాయి.

పరలోకంలో తన నివాసముంటుంది అనే నిరీక్షణ క్రైస్తవునికి ఆనందాన్ని కలిగిస్తుంది (రోమా 12:12). పాత నిబంధనలో ఉన్నవారికి చేయబడిన దానికంటె యిది శ్రేష్ఠమైన వాగ్దానమైయుంది (హెబ్రీ. 8:6; 10:34). దేవుడు వారితో చేసిన నిబంధనను వారు అనుసరించినట్లయితే, కనాను దేశమును దీర్ఘాయువుతోను సంపదతోను తులదూగేలా వాగ్దానం చేయబడ్డారు (ద్వితీయో. 4:13; 5:33). తన తొలి స్థితికి పునరుద్ధరింపబడిన భూమిపై ఒక స్థలాన్ని మనకు అనుగ్రహించడం క్రొత్త నిబంధన క్రింద దేవుని వాగ్దానమై యున్నట్టయితే, దేవుడు ఇశ్రాయేలీయులకు ప్రసాదించిన భూ వాగ్దానం కంటె అంత శ్రేష్ఠమైనదై యుండదు (ద్వితీయో. 28:1-14). ఏదియెలాగున్నా, మన నిరీక్షణ, పరలోకంలో నిత్యనివాసమే (1 పేతురు 1:3, 4). అది భూమిమీద సిరిసంపదలు, దీర్ఘాయువులకు బదులుగా యివ్వబడేది. మనం ఈ భూమిమీద ఎంత దీర్ఘకాలం బ్రతికి దేవుని దీవెనలను అనుభవించినా, భౌతిక జీవితం తాత్కాలికమయ్యిందే. బాహ్యపురుషుడు దిన దినం కృషించుతూ ఉంటాడు (2 కొరింథీ. 4:16); ఏదో యొక రోజు మనలో ప్రతి ఒక్కరం చస్తాం (హెబ్రీ. 9:27). అటుపిమ్మట, ఈ భూమిమీద ఏ విధమైన జీవితాన్ని అనుభవించబోయేది లేదు- మరో మనిషిలాగాని, లేదా మరో జీవిలాగాని ఉండబోము. ఈ జీవితం గడిచి పోయాక తీర్పును వెంబడిస్తూ, మనం సేవించిన దేవునితో పరలోకంలో ఉండడం గాని (మత్తయి 25:34 చూడు) లేదా ఆయనను సేవించడానికి నిరాకరించిన వారికి సిద్ధపరచబడిన నిత్య అగ్నిలో ఉండడం గాని (మత్తయి 25:41 చూడు) జరుగుతుంది.

## పరలోకం దేన్నిపోలి యుంటుంది?

బైబిల్లో వర్ణింపబడిన పరలోకాన్ని అర్థం చేసికొనడానికి గాను, పరలోకము, ఆకాశము అనే మాటల మధ్యగల వ్యత్యాసాన్ని గమనించాలి. సాధారణంగా బైబిల్లో

heaven అనే పదాన్ని ఆకాశము అనే దానికి కూడ వర్తింపజేశారు. అందువలన దాన్ని మూడు వ్యత్యాసమైన పరిధులకు వర్తింపజేస్తారు (2 కొరింథీ. 12:2-4): (1) మేఘాలతో కూడిన ఆకాశము (ద్వితీయో. 11:11) మరియు పక్షులు ఎగురు చోటు (కీర్తన. 79:2), (2) నక్షత్రాలు, నక్షత్ర రాసులతో నింపబడిన విశ్వం (ఆది. 1:14-18; ద్వితీయో. 1:10), మరియు (3) భూమిమీద విమోచింపబడిన వారు నిత్యము నివసించబోయే దేవుని నివాస స్థలము (1 పేతురు 1:3, 4). ఈ చివరిది ఈ పాఠానికి సంబంధించినది.

పరలోకము అనేది (1) దేవుని నిత్యరాజ్యము (మత్తయి 13:43), (2) రక్షింపబడిన వారికొరకు సిద్ధపరచబడిన రాజ్యము (మత్తయి 25:34), మరియు (3) సమీపముగా ఉన్నదని ఆయన ప్రకటించిన క్రీస్తు రాజ్యము, మరియు యితరులను ఆయన పంపింది దాన్ని ప్రకటించడం కొరకు ఉపయోగింపబడింది. ఈ రాజ్యము "పరలోక రాజ్యమని" (మత్తయి 4:17); "దేవుని రాజ్యమని" (మార్కు 1:15); "నా రాజ్యము" (లూకా 22:30); "తాను ప్రేమించిన తన కుమారుని రాజ్యము" అని (కొలస్సీ. 1:13) సూచింపబడింది. ఈ పదాలగుండా వెళ్లుతున్న త్రాడు, వాటి భావాన్ని ఏకంగా పెనవేస్తూ ఉన్నాయి. ఎందుకంటే, వాటిలో ప్రతి ఒక్కటి పరలోకపు ఏలుబడిని సూచిస్తున్నాయి. క్రీస్తుయొక్క ప్రత్యేకమైన ఏలుబడి, సమీపంగా ఉన్నట్టు ఆయన ప్రకటించాడు (మత్తయి 4:17), ఆయన ఆరోహణంతో ఆరంభమయ్యింది (ఎఫెసీ. 1:19-21); ఆయన తిరిగి వచ్చినప్పుడు అది అంతమౌతుంది (1 కొరింథీ. 15:24). రక్షింపబడినవారు ప్రవేశించే రాజ్యము వారి నిత్య బహుమానమైనట్టు ఈ పాఠం నొక్కి చెప్పుతోంది (మత్తయి 25:34). ప్రతి లేఖన భాగంలోను ఈ పదం ఏ భావంతో ఉపయోగింపబడిందో దాని సందర్భం మాత్రమే నిర్ణయిస్తుంది.

పరలోకమనేది సృష్టించి తెలిసికోదగినట్టిదో, భౌతికమైన కొలతలకు సంబంధించిందో కానందున, ఆత్మ సంబంధమైన ఆ పరిధియొక్క వాస్తవాలను వర్ణించ దానికి భౌతికమైన పదాలు ఉపయోగింపబడ్డాయని గుర్తించాలి. ఈ పరిధిని గూర్చి పౌలు యిలా వ్రాశాడు, "మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము... దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీ. 4:17, 18). పరలోకాన్ని దేవుడు భూసంబంధమైన పదజాలంతో వర్ణించినా; అది భౌతికమైనదిగా ఎంచకూడదు.

భూమి నూతన పరచబడడం గాని, లేదా ఆత్మసంబంధమైన నివాస స్థలంగా గాని మార్చబడదు. అది ఆలాగైనట్లయితే, సింహాసనాసీనుడైయుండి, "ఇదిగో

సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాను" అని చెప్పిన వాని మాటలను మనం సీరియస్‌గా తీసికోనవసరం లేదు (ప్రకటన 21:5). "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించి పోయెను" అనే ప్రతిపాదనలను మనం అక్షరార్థంగా తీసికోలేం (ప్రకటన 21:1).

రక్షింపబడినవారి పట్టణము, నూతన యెరూషలేము, భూమిమీద ఎరుకైన బహు ప్రశస్తమైన వస్తువులతో కట్టబడినట్టు వర్ణించబడింది (ప్రకటన 21:11-21). అలాటి వర్ణన దాదాపుగా మానవ ఊహాతీతమైనదై భక్తితో కూడిన భీతిని పుట్టిస్తుంది. ఈలాటి చిత్రాన్ని మర్త్యులమైన మనం కలిగియుండాలని దేవుడు కోరుతున్నాడు. ఆయన రాజ్యమందు మనం మహిమ పరచబడునప్పుడు మనమందరం ఆశ్చర్యచకితులమై యుంటాం (1 థెస్స. 2:12; హెబ్రీ. 2:10); ఆ మహిమను, తేజస్సును కన్నులారా చూస్తాం (రోమా 8:18), మరియు ఆ మహిమలో పాలివారమైయుంటాం (1 పేతురు 5:1). ఆయన తన "పరిశుద్ధులయందు మహిమపరచబడతాడు" (2 థెస్స. 1:10). అది గతించిపోయే పరిధి కాదని మనం ఒప్పింపబడతాం. "అయితే పరలోకరాజ్యపు పౌరులకు," "అంతకంతకు ఎక్కువైన మహిమా భారం" కలుగజేస్తుంది (2 కొరింథీ. 4:17). భూమితో దాన్ని పోల్చితే, అది "శ్రేష్ఠమైనది, చిరకాలముండేది" (హెబ్రీ. 10:34), "శ్రేష్ఠమైన దేశము, పరలోక సంబంధమైనది" (హెబ్రీ. 11:16).

పరలోకంలో అతి వింతైన విశేషమేమంటే – నిత్యత్వమంతటిలో దేవునితోను, క్రీస్తుప్రభువుతోను, పరిశుద్ధాత్మతోను (ప్రకటన 21:3), భూమిమీద జీవించి రక్షింపబడిన ఆశ్చర్యకరమైన జనులందరితోను కలిసియుండడం. పరలోకంలో మనం అనుభవించ బోయే నిత్య సహవాసంతో భూమిమీదనున్న ఏ సమూహమును పోల్చబడదు.

ఒక క్షణంపాటు పరలోకపు మహిమను, మనం అనుభవించబోయే సహవాసాన్ని తిలకించినట్లయితే, మెలకువగా ఉన్న ప్రతిక్షణం కూడా దాన్ని గూర్చి కలలుకంటూ దానికొరకు ప్రయాసపడుతూ, దానికొరకే ప్లాను వేసికొంటు ఉత్సహించుతూ ఉంటాం. "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాము" అని పౌలు వ్రాశాడు (రోమా 8:18).

## పరలోకంలో ఏమి ఉంటుంది?

పరలోకాన్ని మనం అర్థం చేసికొనడానికి సహాయపడేలా గురుతులు ఉపయోగించ బడ్డాయి. సూర్యుడు, చంద్రుడు, లేదా దీపకాంతిగాని, రాత్రిగాని అక్కడ ఉండదు, గొర్రెపిల్లయే (యేసుక్రీస్తు) దానికి దీపమైయుంటాడు (ప్రకటన 21:23, 25; 22:5).

దేవునితో మనకు సన్నిహితమైన సంబంధముంటున్న కారణాన దేవాలయం అక్కడ అవసరముండదు, ఎందుకనగా, దేవుడును గొఱ్ఱెపిల్లయు దేవాలయమైయుంటారు (ప్రకటన 21:22).

భౌతికమైన ఆహారం మనకు అవసరముండదు, ఎందుకంటే, జీవజలముల నది వలనను, జీవవృక్ష ఫలములవలనను జీవము పోషింపబడుతుంది (ప్రకటన 22:1, 2). మనం దేవునికి యిక ఎన్నడును దూరం కాము, ఎందుకంటే, "ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును" (ప్రకటన 21:3). దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు నివాసము వారి మధ్యనుండును. అందునుబట్టి, ఏ శాపమును అక్కడ ఉండదు (ప్రకటన 22:3). మన నూతన నివాసస్థలంలో నీతి మాత్రమే నివసిస్తుంది (2 పేతురు 3:13).

## మనం ఏ విధంగా ఉండబోతాం?

భౌతికమైన మన దేహాలు ఆత్మసంబంధమైన శరీరాలుగా మార్చబడతాయి (1 కొరింథీ. 15:44, 51–54). మనం ప్రవేశించబోయే ఆత్మసంబంధమైన కొలతలలో భౌతికమైన దేహాలు తగినవిగా ఉండనేరవు, ఎందుకంటే, రక్తమాంసాలు దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకొనవు (1 కొరింథీ. 15:50), దేవుని యొక్క ఆత్మసంబంధమైన పరిధి ఆయన ఎరిగినదే, ఏలయనగా ఆయన ఆత్మయైయున్నాడు (యోహాను 4:24). మరియు దేవదూతలు సహా ఆత్మలైయున్నారు (హెబ్రీ. 1:14). ఆ పరిధిలో శరీరమెలా ఉంటుందో మనకు అర్థం కాదు, అయితే మనకు అభయమియ్యబడింది – ఏమనంటే "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:2). మనం దేవుని చూడాలంటే, ఆయన కొలతలలోనికి మనం ప్రవేశించాలి, అందువలననే భౌతిక దేహులు దేవుని చూడలేరు (1 తిమోతి 6:16). "సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి (క్రీస్తు ప్రభువు) మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" (ఫిలిప్పీ. 3:20, 21; RSV). ఇది సంభవించినప్పుడు మనము "ఆయన ముఖ దర్శనము" చేస్తూ ఉంటాం (ప్రకటన 22:4). ఆ ముఖాన్ని భౌతిక దేహంలో ఉన్న ఎవరము చూచి బ్రదుకజాలము (నిర్గమ. 33:20).

మనము మార్పు పొందినప్పుడు, పరలోక వాసులయొక్క మహిమను మనం కలిగియుంటాం. మహిమయు, ఘనతయు, సమాధానంలోనికి ప్రవేశించినవారమై క్రీస్తుతో కూడ మనం మహిమపరచబడతాం (రోమా 8:17; రోమా 2:7, 10). మన

నూతనమైన స్థితిలో, – మన తండ్రి రాజ్యములో “సూర్యుని వలె తేజరిల్లు”తాం (మత్తయి 13:43). “మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోకసంబంధి పోలికయు ధరింతుము” (1 కొరింథీ. 15:49).

“నిత్యజీవంతో” మనము నిత్యమూ జీవించేవారమైయుంటాం, మరణము యికను ఎన్నడు ఉండదు (లూకా 20:36; ప్రకటన 21:4). “నిత్యజీవము” అంటే జీవము యొక్క లక్షణము లేక స్వభావమును, జీవితంయొక్క నిడివియునైయున్నదని అర్థం – అది నేడు లేక ప్రస్తుతం పొందియున్నట్టు సూచించవచ్చు[7] లేదా ప్రభువైన యేసునందు విశ్వసించి, ఆయనను సేవించినందుకు[8] బహుమానంగా మనం పొందనైయున్న జీవమునకు సూచింపవచ్చు.

## మనం ఏమి చేస్తూ ఉంటాం?

పరలోకంలో మనం ఏమి చేస్తూ ఉంటామనే విషయాన్ని గూర్చి దేవుడు మనకు సంపూర్ణమైన వర్ణనను ప్రసాదించలేదు, మరి అది ఒక మంచి కారణాన్ని బట్టేనేమో. మనం భౌతికమైన వారమైయున్నందున, ఆత్మసంబంధులైనవారు జరిగించేదాన్ని అధిక పులకరింపు కలిగించేదిగా మనం భావించకపోవచ్చు. మన సంతోషము కేవలం భౌతికమైన కార్యకలాపాలనుబట్టి మనం పులకరింపు పొందలేక పోవచ్చు.

పరలోకంలో మనం సంతోషాన్ని మాత్రమే ఎరుగగలుగుతాం. దేవుడు – “వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయె”ను (ప్రకటన 21:4). మనకు దుఃఖాన్ని కలిగించిన ఈ జీవితంలోని భౌతిక విషయాలు లేదా మనకు శాపగ్రస్తమైనవిగా ఉన్నవేవియు అక్కడ ఉండవు (ప్రకటన 22:3). రక్షింపబడిన వారు తమ యజమానుని సంతోషములో ప్రవేశిస్తారు (మత్తయి 25:21, 23). ఈ జీవిత సంబంధమైన ప్రయాసలు మాని మనం విశ్రాంతి పొందుతాం (ప్రకటన 14:13; హెబ్రీ. 4:8–11).

నిత్యత్వమంతటను మనం ఆనందిస్తాం, ఎందుకంటే, మనము తండ్రితోను (ప్రకటన 21:3), ప్రభువైన యేసుతోను (యోహాను 12:26),[9] దేవదూతలతోను (లూకా 9:26), రక్షింపబడిన వారందరితోను మనముంటాం (మత్తయి 13:43). మనం సంతోషంగా ప్రభువును సేవిస్తాం (ప్రకటన 22:3) మరియు ఆయనతో నిరంతరం ఏలుతాం (2 తిమోతి 2:12; ప్రకటన 22:5). ఆయన తన పరిశుద్ధుల యందు మహిమపరచబడతాడు (2 థెస్స. 1:10), అంటే, ఎవరినైతే ఆయన రక్షించాడో

వారిచేత ఆయన బహుగా ఘనపరచబడి గౌరవించబడతాడు (ఫిలిప్పీ. 2:10, 11). పరలోకము ప్రేమకు, సహవాసానికి, ఆనందించడానికి అద్భుతమైన చోటైయుంటుంది.

## పరలోకానికి ఎవరు వెళ్లతారు?

పరలోకపు మహిమలు, యోగ్యతలు కలిగియుండడాన్నిబట్టిగాక, కృపమీద ఆధారపడి అనుగ్రహించబడతాయి (2 థెస్స. 2:16). మన సత్‌క్రియలవలన పరలోకంలోనికి ప్రవేశాన్ని సంపాదించామని మనం గప్పాలు కొట్టలేం (ఎఫెసీ. 2:8, 9; తీతు 3:5) "మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నాము" అని చెప్పుదాం (లూకా 17:10).

పరలోకము మనకు స్వాస్థ్యముగా[10] ప్రసాదింపబడుతుంది. స్వాస్థ్యము సంపాదించుకొన్నది కాదు; అది కేవలం ఈవి లేక బహుమానమే. దానికి వారసులైనవారు దేవుని పిల్లలు (రోమా 8:16, 17; గలతీ. 3:6, 7, 29). నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించుట ద్వారా (యోహాను 3:5), మనము దేవుని మూలముగా పుట్టినవారమై ఉంటాము (యోహాను 1:12, 13). ఈ విధంగా మనము దేవుని పిల్లలమై విశ్వాసం, బాప్తిస్మాలద్వారా పరలోకానికి వారసులమైయుంటాం (గలతీ. 3:26, 27).

పరలోకంలో ప్రవేశింపని వారు దేవునిపై తిరుగుబాటు చేసి అవినీతి జీవితాన్ని జీవించినవారు (1 కొరింథీ. 6:9, 10; గలతీ. 5:19-21). వారు క్రీస్తు ప్రభువు యొక్క రక్తంచేత శుద్ధీకరింపబడలేదు గనుక, వారు అపవిత్రతలోనే నిలిచినవారై, పరలోకంలో ప్రవేశింపనేరరు (ప్రకటన 21:27; 2 పేతురు 3:13). క్రీస్తు రక్తంచే శుద్ధీకరింపబడినవారే పరలోకంలో ప్రవేశిస్తారు (ఎఫెసీ. 5:25-27; కొలస్సీ. 1:19-22).

## ముగింపు

తనకు విధేయులు కానివారిని దేవుడు యుగయుగాలు (నిరంతరం) శిక్షిస్తాడనే భావన భయానకంగా ఉంటుంది, కాని ఈ ఉపదేశము ఆయన వాక్యంలోనే ఉంది. నీతిమంతుల దీవెనలు ఎంత శాశ్వతమైనవో, దుర్నీతిపరుల యొక్క శిక్షయు అంత శాశ్వతమైనదే. మనం చేసే ప్రతిదానిలో దేవుని ఆనందింపజేసేలా ఈ నిశ్చయత మనకు ఉద్దేశాన్ని కలిగించాలి. అపవాదితోను వాని దూతలతోను నరకాన్ని తప్పించుకొని, ఆయనతో నిత్యత్వం పరలోకమందుండే భాగ్యాన్ని పొందగలిగినట్లయితే,

ప్రతి ప్రయాస, ప్రతి కష్టము, ప్రతి నిమిషపు సేవ ప్రయోజనకరమైనదై యుంటుంది.

## పరిశీలనకైన ప్రశ్నలు

*(జవాబులు – 259వ పేజీలో)*

1. దేవుని ప్రేమ, కనికరము, కృప అనే వాటితో నిత్య శిక్ష సమన్వయం కాదని కొందరు తీర్మానించుతారు. ఈ తీర్మానం ఎందువలన తప్పు?
2. అవిధేయులైనవారు రూపుమాపబడుదురనే భావన తప్పుడు బోధ ఎందుకయ్యింది?
3. నరకంలో ఎలాటి శిక్షావిధి ఎదురు చూడబడుతుంది?
4. శిక్షింపబడబోయే వారిని పౌలు ఎలా వర్ణించాడు?
5. మనకు ఉండవలసిన అత్యున్నతమైన గురి ఏది?
6. క్రైస్తవులయొక్క పరలోకపు నిరీక్షణను గూర్చిన వాగ్దానం పాత నిబంధనలో చేయబడిన దానికంటె ఎలా శ్రేష్ఠమైనదైయుంది?
7. ఏ మూడు విధాలుగా “heaven” అనే పదము ఉపయోగింపబడింది?
8. భూమిమీద ఉండే విషయాలు పరలోకంలో ఎందుకు ఉండవు?
9. పరలోకానికి వెళ్లేదెవరు?

---

[1]రోమా 1:18; 2:8; 3:5; 12:19; ఎఫెసీ. 5:6; కొలస్సీ. 3:6; 2 థెస్స. 1:8 చదువు. [2]రెండు హెబ్రీ మాటల సమ్మేళనమైన హెబ్రీ మాటనుండి *Gehenna* అని తర్జుమా చేయబడ్డ గ్రీకు పదం వచ్చింది. *ge* అంటే “లోయ”; *Hinno,* లోయయొక్క సొంతగాడు అని. [3]మత్తయి 5:22, 29, 30; 10:28; 18:9; 23:15, 33; మార్కు 9:43, 45, 47; లూకా 12:5; యాకోబు 3:6లను చూడు. [4]2 రాజులు 23:10 చూడు; 2 దినవృ. 28:3; 33:6; యిర్మీయా 7:31, 32; 19:6లను చూడు. [5]మార్కు 9:43; లూకా 3:17లను చూడు. [6]“పరిపూర్ణత” అని తర్జుమా చేయబడ్డ *telios* అనే గ్రీకు పదానికి అర్థం చక్కగా పెరిగిన. [7]యోహాను 3:36; 5:24; 6:47, 54; 1 యోహాను 5:11, 13. [8]మత్తయి 19:29; మార్కు 10:30; లూకా 18:30; యోహాను 10:28; రోమా 2:7; 6:22; 1 తిమోతి 6:12. [9]యోహాను 14:3; 17:24; 2 కొరింథీ. 5:6–8; ఫిలిప్పీ. 1:23; కొలస్సీ. 3:4; 1 థెస్స. 4:17లను చూడు. [10]అపో. 20:32 చూడు; 26:18; ఎఫెసీ. 1:11, 14, 18; 5:5; కొలస్సీ. 1:12; 3:24; హెబ్రీ. 9:15; 1 పేతురు 1:4లను చూడు.